

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న నాయకులు

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

హనుమకొండ, జూలై 5 : టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్‌ను హనుమకొండ జిల్లా టీఎన్జీవో నేతలు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్జీవోస్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జగదీశ్వర్, ముజీబ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. త్వరలో జిల్లాల్లో ఉద్యోగుల సమస్యల సాదన సభలను పెడుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్ పాల్గొన్నారు.

కేయూ రిజిస్ట్రార్‌ను కలిసిన నూతన పాలకమండలి

రిజిస్ట్రార్‌ను కలిసిన నూతన పాలకమండలి సభ్యులు

హనుమకొండ చౌరస్తా, జూలై 5 : కాకతీయ విశ్వవిద్యాలయ నూతన పాలక మండలి సభ్యులు శుక్రవారం రిజిస్ట్రార్ పీ మల్లారెడ్డిని కలిశారు. రాష్ట్ర విద్యా విభాగం నుంచి ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో రిజిస్ట్రార్ మల్లారెడ్డి నూతన పాలకమండలి సభ్యులతో శుక్రవారం విశ్వవిద్యాలయ కమిటీహాల్‌లో వారి అంగీకారాన్ని తెలియచేస్తూ పత్రాలను అందజేశారు. వీరిలో బానోత్ సురేశ్‌లాల్, భీమరాధి సుకుమారి, బొద్దిరెడ్డి రమ, మల్లం నవీన్, కే అనితారెడ్డి, చిర్ర రాజు, పుల్లూరి సుధాకర్ ఉన్నారు. ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్యతో పాటు పలువురు బోధనా బోధనేతర సిబ్బంది నూతన పాలక మండలి సభ్యులను అభినందించారు.

ప్రశాంతంగా పీజీ పరీక్షలు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, జూలై 5 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో పీజీ రెండో సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్ నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి బీఎస్ ఎల్. సౌజన్య తెలిపారు. రిజిస్ట్రార్ పీ మల్లారెడ్డితో క్యాంపస్, ఆర్ట్స్ కాలేజీ, మహిళా పీజీ కళాశాల సందర్శించారు. అలాగే, దూరవిద్య మూడో సంవత్సరం పరీక్షల్లో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఇద్దరిని మాల్ ప్రాక్టీసు కింద బుక్ చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి నరసింహాచారి, అదనపు అధికారి డాక్టర్ నరేందర్ తెలిపారు.

లార్డ్ వృద్ధాశ్రామంలో అన్నదానం

అన్నదానం చేస్తున్న రోటరీ క్లబ్ బాధ్యులు

హసన్‌పర్తి, జూలై 5 : రోటరీ క్లబ్ సభ్యుడు కలువల సురేందర్‌రెడ్డి కుమారుడు నిచికేతన్ జన్మదినం సందర్భంగా రోటరీ క్లబ్(హనుమకొండ) అధ్యక్షుడు శారు ప్రభాకర్ ఆధ్వర్యంలో భీమారంలోని లార్డ్ వృద్ధాశ్రామంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. క్లబ్ కార్యదర్శి కే ప్రవీణ్ కుమార్, కోశాధికారి అంచూరి విజయ్‌కుమార్, సర్వీస్ ప్రాజెక్ట్ చైర్మన్ జీ నరేశ్, ఉపాధ్యక్షుడు వీ రాజిరెడ్డి, సభ్యులు బీ లక్ష్మణ్, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

జేసీబీలను పట్టుకున్న పోలీసులు

ముగ్గురు డ్రైవర్ల బైండోవర్.. నమస్తే కథనానికి స్పందన

పోలీసుల అదుపులోకి ఉన్న జేసీబీలు

ధర్మసాగర్, జూలై 5 : మండలంలోని రాయగూడెంలో అనుమతులు లేకుండా జోరుగా ఇసుక దందా చేస్తున్నట్లు నమస్తే తెలంగాణ పత్రికలో వచ్చిన వార్తకు ధర్మసాగర్ పోలీసులు స్పందించారు. ఇసుక డంపుల వద్దకు వెళ్లి అక్కడ ఉన్న మూడు జేసీబీలతో పాటు ముగ్గురు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టితో ఇసుకను తయారు చేస్తున్న భూక్యా యాదగిరి, పిట్టల అరుణ్ కుమార్, ఓర్సు రాజ్‌కుమార్‌ను ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం ఎదుట బైండోవర్ చేశారు. ఇక మీదట ఎక్కడైనా అనుమతి లేకుండా ఇసుక తయారు చేసినా, మట్టిని తరలించినా చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు సీఐ మహేందర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **KUNDURU RAMESH REDDY** S/o **CHENNA REDDY** Age: 49 yrs, Occu: Agriculture, on behalf of my minor daughter **KUNDURU LAXMI** (New Name), previously called **KUNDURU SRILAXMI** (Old Name), age: 17 yrs (minor), R/o H.No. 2-219/1, Nehru Nagar, Madikonda, Kazipet, Warangal Dist-506142. T.S. India and solemnly declare.

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

రెడ్‌క్రాస్‌ను సందర్శించిన ఆర్ఈసీ ప్రతినిధులు

హనుమకొండ, జూలై 5 : హనుమకొండ జిల్లాలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకుకు ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్(ఆర్ఈసీ) లిమిటెడ్ వారు రూ.1.45కోట్ల విలువగల అత్యాధునిక పరికరాలు అందజేశారు. ఈ పరికరాలను పరిశీలించడానికి సంస్థ ప్రతినిధులు భరద్వాజ్, రజనీకాంత్ శుక్రవారం హనుమకొండ రెడ్ క్రాస్‌ను సందర్శించారు. బ్లడ్ బ్యాంకులోని పరికరాలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనరిక్ మెడికల్ షాపు, తలసీమియా సెంటర్‌ను సందర్శించి బాధితులతో మాట్లాడారు. అనంతరం రెడ్‌క్రాస్ పాలక వర్గం సభ్యులతో సమావేశమయ్యారు. అనంతరం ప్రతినిధులను రెడ్‌క్రాస్ పాలక వర్గం సన్మానించింది. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పీ విజయ్‌చందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు, జిల్లా సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, రెడ్‌క్రాస్ మెడికల్ ఆఫీసర్ జీ కిషన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ప్రతినిధులను సన్మానిస్తున్న పాలకవర్గం

ఐటీఐల్లో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 5 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో రెండో విడుత ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జీ సక్రు తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్ సెక్రటేరియల్ అసిస్టెంట్, వెల్డర్(ఒక సంవత్సరం), డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, రిఫిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్ టెక్నీషియన్(రెండు సంవత్సరాలు) కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈనెల 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సీట్లలో 10 శాతం ఐఎంసీ ఫీజు పేమెంట్ సీట్లు ఉన్నాయని తెలిపారు.

కాళోజీ కళాక్షేత్రం పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

కళాక్షేత్రం పనులు త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ పీ ప్రావీణ్య

హనుమకొండ, జూలై 5 : హనుమకొండలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. శుక్రవారం గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ రాధికాగుప్తాతో కలిసి కాళోజీ కళాక్షేత్రాన్ని ఆమె సందర్శించారు. జరుగుతున్న పనులను పరిశీలించి, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కళాక్షేత్రం మొత్తం తిరిగి పరిశీలించి, ఎక్కడ ఏ పనులు పెండింగ్‌లో ఉన్నాయో వాటిని తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య సిబ్బందిని ఆదేశించారు. కుడా అధికారులు పాల్గొన్నారు.

జడ్పీ స్పెషల్ ఆఫీసర్‌గా కలెక్టర్ బాధ్యతలు

జిల్లా ప్రజాపరిషత్ పాలక వర్గం పదవీ కాలం ముగియడంతో కలెక్టర్లకు స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ అర్బన్ జిల్లా జడ్పీ ప్రత్యేక అధికారిగా హనుమకొండ కలెక్టర్ పీ ప్రావీణ్యను నియమించిన నేపథ్యంలో శుక్రవారం ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు స్పెషల్ ఆఫీసర్‌కు జడ్పీ సీఈవో విద్యాలత, ఉద్యోగులు కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్ట్స్ కాలేజీ డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

హనుమకొండ చౌరస్తా, జూలై 5 : ఆర్ట్స్ కాలేజీ (స్వయం ప్రతిపత్తి) డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీ రెండో, నాలుగు, ఆరో(2,4,6) సెమిస్టర్ పరీక్షలను మే, జూన్‌లో నిర్వహించగా వాటి ఫలితాలు శుక్రవారం కేయూ రిజిస్ట్రార్ పీ మల్లారెడ్డి విడుదల చేశారు. రెండో సెమిస్టర్‌లో 41.81 శాతం, నాలుగో సెమిస్టర్‌లో 51.28 శాతం, ఆరో సెమిస్టర్‌లో 71.96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, పరీక్షలు నియంత్రణాధికారి ప్రొఫెసర్ నరసింహాచారి, సహాయ అధికారి సౌజన్య, వైస్ ప్రిన్సిపాల్ పుల్ల రమేశ్, పరీక్షల విభాగం అధికారులు గిరిప్రసాద్, నహీదా పర్వీన్, రాజు, రాజశేఖర్, భిక్షపతి, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు కుక్కలకు ఉచిత రేబిస్ టీకాలు

ఆత్మకూరు, జూలై 5 : ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా ఆత్మకూరు పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం కుక్కలకు ఉచిత రేబిస్ టీకాను అందజేయనున్నట్లు పశువైద్యాధికారి ధర్మనాయక్ తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ టీకాలు ప్రాథమిక పశు వైద్యాధికారి కేంద్రంతోపాటు పెంచికలపేట, పెద్దాపురం ఉపకేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కుక్కల యజమానులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం 9948 046451 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

దామెర, జూలై 5 : మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌కు 1989-90 బ్యాచ్ పూర్వవిద్యార్థులు శుక్రవారం బీరువా, కంప్యూటర్ టేబుల్స్‌ను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీటీసీ పోలం కృపాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం కోసం పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమన్నారు. మాజీ సర్పంచ్ శ్రీరాం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం నవీన్, డీ అశోక్, బీ నిరంజన్, వేల్పుల ప్రసాద్, శిర్ల రవీందర్, భాస్కర్, శిందె మధుకర్, శ్రీనివాస్, వీరస్వామి పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

దామెర, జూలై 5 : డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌లో భాగంగా ప్రధాని పిలుపు మేరకు గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి కోరారు. మండలంలోని ల్యాదెళ్ల గ్రామంలో శుక్రవారం ఆయన మొక్కలను నాటారు. కార్యక్రమంలో నాయకులు జంగిలి నాగరాజు, కొండి జితేందర్ రెడ్డి, శ్రీరాంరెడ్డి, గన్ను సతీశ్, పిట్టల రమేశ్, బత్తుల సుమంత్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం'

సుబేదారి, జూలై 5 : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో జాబ్ క్యాలండర్ ప్రకటించి, ఆరు నెలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని బీఆర్ఎస్‌వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చి ఆరునెలల దాటినా ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయడకపోవడంతో ప్రజాస్వామ్యం బద్ధంగా ఉద్యమించడానికి నిరుద్యోగ యువత పూనుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ టీఎస్‌పీఎస్‌సీ భవన్ ముట్టిడికి పిలునిస్తే, రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో నిరంకుశంగా నిరుద్యోగులను అరెస్ట్ చేయించి, గొంతు నొక్కుతోందని ఆరోపించారు. తెలంగాణ నిరుద్యోగ యువతకు పోరాటాలు కొత్త కాదని, మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.

నిట్ ల్యాబ్ టెక్నీషియన్ మృతి

సుబేదారి, జూలై 5 : రోడ్డు ప్రమాదంలో నిట్ ల్యాబ్ టెక్నీషియన్ మృతి చెందిన సంఘటన సుబేదారిలో జరిగింది. టీచర్స్‌కాలనీకి చెందిన సిరికొండ ప్రసాద్ నిట్‌లో కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 27న డ్యూటీ తర్వాత నిట్ నుంచి ఇంటికి వెళ్తుండగా సుబేదారిలో బైక్ అదుపు తప్పి డివైడర్‌కు ఢీకొంది. దీంతో తలకు బలమైన గాయాలు కాగా, కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ యశోద హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ప్రసాద్ బ్రెయిన్ డెడ్ కాగా, అవయవాలు కుటుంబ సభ్యులు దానంచేశారు. ప్రసాద్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఎంజీఎం సెంటర్‌లో విద్యార్థుల ధర్నా

వరంగల్, జూలై 5 : విద్యారంగంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎంజీఎం సెంటర్‌లో శుక్రవారం ధర్నా చేశారు. దీంతో ఎంజీఎం సెంటర్‌లో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు, విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. సుమారు వంద మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ధర్నాలో పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై నిట్‌లో అవగాహన

హనుమకొండ చౌరస్తా, జూలై 5 : మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై నిట్‌లో శుక్రవారం అవగాహన ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా ప్రొఫెసర్ డాక్టర్ హేమాంగిని చంద్రశర్మ కొత్త చట్టాలపై ఉపన్యాసం ఇచ్చారు. క్రిమినల్ చట్టాల్లోని కొత్త విషయాలను అర్థం చేసుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి తెలిపారు. కార్యక్రమంలో పార్ట్ టైమ్-చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, నిట్ ప్రొఫెసర్ ఏ వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

బండి శ్రీనివాస్‌గౌడ్(ఫైల్)

ఐనవోలు, జూలై 5 : ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై రవి, స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్‌గౌడ్(38) గ్రామంలో గతంలో కిరాణా దుకాణం పెట్టి సుమారు రూ.10లక్షల అప్పులపాలయ్యాడు. ఇదే కాకుండా ఓ ప్రైవేట్ ఫైనాన్స్‌లో ఇంటిపై సుమారు రూ.8లక్షల హోమ్ లోన్ తీసుకున్నాడు. లోన్ చెల్లించకపోతే ఇంటిని వేలం వేస్తామని ఫైనాన్స్ కంపెనీ హెచ్చరించడంతో చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించక శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నారు. కూలి పనికి వెళ్లిన భార్య స్వప్న మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూసే సరికి భర్త శ్రీనివాస్ ఉరి వేసుకొని కనిపించాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. అతడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

టీయూడబ్ల్యూజేహెచ్-143 యూనియన్ సభ్యత్వం నమోదు

హనుమకొండ చౌరస్తా, జూలై 5 : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో హనుమకొండ జిల్లా టీయూడబ్ల్యూజేహెచ్-143 యూనియన్ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్ పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూనియన్ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు పాఠశాలలో ఆరోగ్య పరీక్షలు

ఐనవోలు, జూలై 5 : రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ఐనవోలు పాఠశాలను ఆర్‌బీఎస్‌కే మెడికల్ టీం శుక్రవారం సందర్శించింది. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు(సీడ్స్యూఎస్ఎన్)గా నమోదైన విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ బీ దుర్గా ప్రసాద్ తెలిపారు. హైస్కూల్లో ఆరుగురు, ప్రాథమిక పాఠశాలలో ఏడుగురు విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించేందుకు ఈ నెల 11 ఎంజీఎం దవాఖానకు ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భవన్‌కుమార్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, మధుకర్, బీమళ్ల సారయ్య, మహేందర్‌రెడ్డి, లక్ష్మి, విజయ, ఫార్మాసిస్టు దినేశ్, సీఆర్‌పీ రేవతి పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

వరంగల్, జూలై 5 : బల్దియా ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్, వర్కర్స్ ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇన్‌చార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డిని యూనియన్ నాయకులు కోరారు. శుక్రవారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. పారిశుధ్య కార్మికులకు ఆప్రాన్స్, గ్లౌజులు, మాస్కులు ఇవ్వాలని, వాహనాల మరమ్మతు వెంటనే చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మేడారం జాతరలో పనిచేసిన కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరారు. అలాగే, మరణించిన కార్మికుల కుటుంబాలను పరిహారం అందజేయాలన్నారు. మలేరియా కార్మికులకు పెరిగిన వేతనం చెల్లించాలని కోరారు. ఓఎస్ జేఏసీ అధ్యక్షుడు పుల్లా రమేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను ప్రకాశ్, ప్రతినిధులు పాశం రవి యాదవ్, ఓరుగంటి జీవన్‌కుమార్, సత్యం పాల్గొన్నారు.

ఇన్‌చార్జి అదనపు కమిషనర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందచేస్తున్న ఔట్ సోర్సింగ్ జేఏసీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

చట్టం తన పని తాను చేసుకుపోతుంది

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, జూలై 5 : చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ భవనాన్ని టచ్ చేస్తే గాంధీభవన్ కూలుస్తామంటున్నారని, దమ్ముంటే గాంధీభవన్‌ను టచ్ చేయాలని సవాల్ విసిరారు. గత ప్రభుత్వం 28 జిల్లాల్లో ప్రతి ఒక జిల్లాకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఒక ఎకరం స్థలాన్ని పార్టీ కార్యాలయాలని కేటాయించాలని జీవో జారీ చేసిందని, తాము కూడా కాంగ్రెస్ కార్యాలయం కోసం దరఖాస్తు పెడితే స్థలం కేటాయించలేదని, కేవలం బీఆర్ఎస్‌కు మాత్రమే కేటాయించుకున్నారని ఆరోపించారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్ వెనుక కేటాయిస్తే అక్కడ వాస్తు బాగాలేదని క్యాంప్ ఆఫీస్ పక్కనే ఉన్న పార్క్ కోసం కేటాయించిన స్థలంలో అనుమతి లేకుండా నిర్మించారన్నారు. సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు పోతుల శ్రీమన్నారాయణ, సయ్యద్ విజయశ్రీ రజాలి, గుంటి శ్రీనివాస్, ఇనుగాల మానస రాంప్రసాద్, చీకటి శారద ఆనంద్, మాజీ కార్పొరేటర్లు మొహమ్మద్ అబు బకర్, పుప్పాల ప్రభాకర్, తాడి శెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, మాధవిరెడ్డి పాల్గొన్నారు.

'సేవ చేయాలంటే పదవులు అవసరం లేదు'

హసన్‌పర్తి, జూలై 5 : ప్రజలకు సేవ చేయాలంటే పదవులే ఉండనక్కరలేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హసన్‌పర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీకి ఆత్మీయ వీడ్కోలు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగరాజు హాజరై వారిని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవచేసే అదృష్టం అందరికీ రాదన్నారు. పదవులు లేకున్నా ప్రజల అవసరాలను గమనించి వారికి సేవ చేయాలని సూచించారు. ఎంపీపీ కేతపాక సునీత, వైస్ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, జడ్పీటీసీ సునీత, మండల స్పెషల్ ఆఫీసర్ మేన శ్రీను, డీఈ శ్రీనివాస్, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీవో రవిబాబు, ఏపీఎం విజయలక్ష్మి, ఏపీఎం ప్రభాకర్, ఏఈ అంజా, ఎంపీటీసీలు, గ్రామ సెక్రటరీలు వెంకన్న, హేమలత పాల్గొన్నారు.

ఎంపీటీసీలు, జడ్పీటీసీలతో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

8న ఐటీఐలో అప్రెంటీస్‌షిప్ మేళా

హనుమకొండ చౌరస్తా, జూలై 5 : ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్‌షిప్ మేళా (పీఎంఎన్ఏఎం)ను ఈ నెల 8న వరంగల్ ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్ జుమ్లానాయక్ తెలిపారు. ఐటీఐ ఉత్తీర్ణులైనవారు తప్పనిసరిగా www.apprentice shipindia.gov.in పోర్టల్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ మేళాలో హైదరాబాద్‌కు చెందిన కంపెనీలు పాల్గొంటాయని వివరించారు.

హుస్నాబాద్‌ను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దాలి

సమీక్ష సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, జూలై 5 : హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడంలో అధికారుల పాత్ర కీలకమైనదని, ప్రతి పనిని సకాలంలో పూర్తిచేసి, చేయబోయే పనులను తన దృష్టికి తీసుకురావాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని సమీకృత కార్యాలయాల భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నియోజకవర్గ అభివృద్ధిపై జరిగిన సమీక్షా సమావేశంలో సిద్ధిపేట, కరీంనగర్, హనుమకొండ కలెక్టర్లు మనుచౌదరి, పమేలా సత్పతి, ప్రావీణ్యతో కలిసి ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో వ్యవసాయం, విద్య, వ